WANTED
అనతి కాలంలోనే అశేష ప్రజాదరణ పొందిన తెలంగాణ చౌరస్తా డిజిటల్ దినపత్రికకి సూర్యాపేట, హైదరబాద్ జిల్లాలల్లో నియోజకవర్గాల వారిగా రిపోర్టర్స్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రియార్టీ ఉంటుంది
సంప్రదించాల్సిన నెంబర్లు:
8328571871, 8897273714

epaper.tcnewsdaily.com
www.tcnewsdaily.com

# తెలంగాణ చౌరస్తా
Voice Of Democracy

సంపుటి: 01 సంచిక:228

| 24 క్యారెట్లు | కిలో వెండి | tcnewsdaily | 02.03.2026 |
| --- | --- | --- | --- |
| 167,700.00 | 3,25,000.00 | | సోమవారం, హైదరాబాద్ |



## మతాన్ని అడ్డుపెట్టుకొని దుష్ప్రచారం తగదు

- రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుంది
- సమాచార లోపంతోనే శారదా పీఠం భూములపై గందరగోళం
- పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకుంటాం
- పీఠానికి అండగా ఉంటాం
- శారదాపీఠం భూముల్ని సందర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

2లో

కోకాపేట్‌లోని శారదాపీఠం భూముల వ్యవహారంలో 'సమాచార లోపం' వల్లే గందరగోళం తలెత్తిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆ భూములు పీఠానికే చెందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని స్పష్టంచేశారు. ఆదివారం కోకాపేటలోని శారదాపీఠాన్ని ఆయన సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయం, ఇతర నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

—తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో




# నేడు తెలంగాణకు రాహుల్ గాంధీ

## రాజ్యసభ సభ్యుల ఎంపికపై నిర్ణయం

- వికారాబాద్లో జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణలో దిశానిర్దేశం
- టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీతోనూ భేటీ
- తాజా రాజకీయపరిణామాలు...పార్టీ బలోపేతంపై చర్చించే అవకాశం
- లొంగిపోయిన మాజీ మావోయిస్టు అగ్రనేతలతో భేటీకి చాన్స్
- ప్రజల తరఫున పోరాడినట్లయితే గౌరవం,మర్యాదలు
- మనలో మనం కొట్లాడుకుంటే ప్రజలకు నష్టం.. సీఎం
- నాగార్జున సాగర్‌కు ఖర్గే

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేడు తెలంగాణ రాష్ట్రానికి రానున్నారు. వికారాబాద్లో జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతులకు ఆయన హాజరవ్వనున్నారు. ఉదయం 9 గంటల 20 నిమిషాలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్న ఆయన అక్కడ నుంచి హెలికాప్టర్లో వికారాబాద్ కు చేరుకుంటారు. ఉదయం 10.30 నుంచి నాలుగున్నర వరకు అక్కడి హరిత రిసార్ట్ లోనే ఉంటారు. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం తదితర అంశాలు సహా రాజ్యసభ సభ్యుల ఎంపికపై చర్చించనున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల వనం వీడి జనంలోకి వచ్చిన మాజీ మావోయిస్టు అగ్రనేతలతో రాహుల్ గాంధీ సమావేశం అయ్యే అవకాశం ఉంది. సాయంత్రం 5 గంటలకు తిరిగి ఢిల్లీ బయలుదేరనున్నారు. మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన జరిగే పీఏసీ సమావేశానికి రాహుల్ గాంధీ హాజరవ్వనున్నట్లుగా తెలుస్తోంది. ఆయనా పర్యటన నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.



**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:** రాష్ట్ర కాంగ్రెస్ సమన్వయ కమిటీ ఇవాళ సమావేశం కానుంది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క పాల్గొననున్న ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుల ఎంపికపై చర్చిస్తారు. రాజ్యసభ సీట్ల కోసం పోటీ పడుతున్న నాయకుల గురించి చర్చించే క్రమంలోనే సామాజిక సమీకరణాలు, విధేయత, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఇప్పటి వరకు ఏయే సామాజిక వర్గాలకు ఏయే పదవులు పొందారనే అంశంతో పాటు పార్టీ కోసం

మిగతా 2 లో

# పేదల ఇండ్లను ధ్వంసం చేయొద్దు

- ఆ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వమే అనుమతిచ్చింది
- అభివృద్ధి చేయాలే గానీ విధ్వంసం చేయొద్దు
- సుందరీకరణ పేరుతో వేలకోట్ల అవినీతి తెర
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్
- గంధంగూడ నుంచి మధుపార్క్ వరకు మూసీ బాధితులకు అండగా పాదయాత్ర

2లో



మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను ధ్వంసం చేయొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ సర్కిల్‌లోని హైదర్షా కోట్ గంధం గూడ, కేకే నగర్-2, విగేశ్వర్ నగర్ కాలనీ నుంచి మధు పార్క్ వరకు మూసీ సుందరీకరణలో భాగంగా ఇండ్లను కోల్పోతున్న బాధితులతో కలిసి పాదయాత్ర చేపట్టారు.

—తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో





# మోడీ అవినీతిపరుడు

- నేటి నుండే బిజెపి పతనానికి కౌంట్‌డౌన్
- పదేళ్లు ఢిల్లీ ముఖ్యమంత్రిగా పనిచేశా
- ఒక్కపైసా అవినీతి చెయ్యలేదు
- మద్యం పాలసీ కేసులో ఢిల్లీ కోర్టు తీర్పును ప్రజలు హర్షిస్తున్నారు
- ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:** బీజేపీ పతనం ప్రారంభమైందని ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో నిర్దోషిగా విడుదలైన అనంతరం ఆయన ఆదివారం జంతర్ మంతర్‌లో ఏర్పాటు చేసిన మొదటి బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ అవినీతిపరుడు అని, బీజేపీ పతనం ప్రారంభమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మిత్రులారా.. ఇది జంతర్‌మంతర్

మిగతా 2 లో



2లో

తెలుగువారంతా

# అప్రమత్తంగా ఉండాలి

- ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను పాటించాలి
- తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం
- బాధిత కుటుంబాల్లో ఆందోళన
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా కేంద్రం చూడాలి
- సీఎం రేవంత్ రెడ్డి



# బంగాల్ విముక్తి చేయడమే లక్ష్యం

- అక్రమ చొరబాటుదారులకు అండగా మమతా బెనర్జీ
- అవినీతిమయ టీఎంసీ ప్రభుత్వం
- మమతా ఓటు బ్యాంక్ రాజకీయం
- రాష్ట్రంలో మహిళలకు అవమానాలు
- ఆమె మాత్రం, ఆమె కళ్లు మూసుకున్నారు
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్

3లో



# దేశంలో తొలి హైడ్రోజన్ రైలు

- ప్రపంచంలోనే మోస్ట్ పవర్‌ఫుల్
- ఫీచర్స్ అదుర్స్.. ట్రయల్ రన్ పూర్తి
- చైనా,జర్మనీలకు ధీటుగా భారత్‌లోని హైడ్రోజన్ రైలు
- త్వరలో పట్టాలపై పరుగులు పెట్టే ఛాన్స్
- పర్యావరణహిత ట్రైన్..ఛార్జీ కూడా తక్కువే

2లో

# భారీగా మావోయిస్టుల లొంగుబాటు

- వికాస్ సహా 15మంది మావోయిస్టుల లొంగుబాటు
- వారిలో తొమ్మిదిమంది మహిళలు కూడా
- ఛత్తీస్‌గఢ్ – ఒడిశా సరిహద్దులో కీలకంగా
- వ్యవహరిస్తున్న నేతలు సరెండర్

2లో





# తెలుగువారంతా అప్రమత్తంగా ఉండాలి

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగువారంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను పాటించాలని స్పష్టంచేశారు. ఈ మేరకు ఈ ముఖ్యమంత్రి కార్యాలయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. అత్యవసర పరిస్థితి ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్రప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్రంతో సమన్వయం చేసుకుంటుందని చెప్పారు. ఇరాన్‌తోపాటు గల్ఫ్ దేశాల్లోని తెలంగాణవాసుల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తుందని తెలిపారు. కేంద్రంతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులని అప్రమత్తం చేసినట్లు వివరించారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

భారత ఎంబసీలు, కాన్సులేట్ తోనూ సంప్రదింపులు జరపాలని కోరారు. రాష్ట్రప్రజల భద్రతే రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇరాన్, ఇజ్రాయెల్ ప్రాంతాల్లో ఉంటున్న భారతీయుల రక్షణ, భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను, పరిస్థితులను ఎప్పటికప్పుడు దౌత్యకార్యాలయాల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ స్వదేశానికి తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్వేదికగా కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి జైశంకర్ను విజ్ఞప్తి చేశారు.

ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం రాష్ట్రానికి చెందిన లక్షల మంది గల్ఫ్ దేశాల్లో పలు రకాల పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొంతమంది కారు డ్రైవర్లుగా, మరికొందరు భవన నిర్మాణ కార్మికులుగా, ఇంకొంతమంది తోటపనులు చేసుకుంటూ జీవనభృతిని పొందుతున్నారు. గల్ఫ్ దేశాల్లో యుద్ధ వాతావరణం నెలకొనడంతో అక్కడ ఉపాధికోసం వెళ్లిన బాధిత కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. తమ వారు దేశం కాని దేశంలో ఎలా ఉన్నారో అని టెన్షన్ పడుతూ పదే పదే వారికి కాల్స్ చేస్తున్నారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటున్నారు. అందరూ క్షేమంగా ఉన్నామని చెబుతుండటంతో వారు ఊపిరి పీల్చుకుంటున్నారు.

మరోవైపు పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పలు వ్యాఖ్యలు చేశారు. యుద్ధం దృష్ట్యా రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు లేకుండా కేంద్రం చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గల్ఫ్ దేశాల్లో చాలామంది తెలంగాణ పౌరులు ఉన్నారని వివరించారు. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా దాడుల నేపథ్యంలో ప్రజలు క్షేమంగా ఉండాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలంగాణ ఎన్నారై అడ్వైజరీ కమిటీ ప్రభుత్వం దృష్టికి తేవాలని పొన్నం ప్రభాకర్ కోరారు. కేంద్ర, రాష్ట్ర సహకారంతో రాష్ట్రప్రజలను స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# నేడు తెలంగాణకు రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

కమిట్మెంట్తో పని చేస్తూ ఎలాంటి పదవులు పొందని నాయకులు ఎవరెవరు ఉన్నారనే విషయాలను పరిశీలించి ఏ సామాజిక వర్గాలు పదవులకు దూరంగా ఉన్నాయి. తదితర అంశాలపై చర్చించనున్నట్లుగా తెలుస్తోంది. నేడు రాహుల్ గాంధీ పర్యటన నేపథ్యంలో పలు అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.

వికారాబాద్లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన డీసీసీ అధ్యక్షులకు పదిరోజుల శిక్షణ కార్యక్రమం ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భాంగా పార్టీ కార్యకర్తలకు పలు కీలక సూచనలు చేశారు. ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల హాజరై ప్రసంగించారు. ఈ సమావేశంలో నాయకత్వ నైపుణ్యాలు, ఎన్నికల వ్యూహాలు, మీడియా నిర్వహణ తదితర అంశాలపై శిక్షణను అందిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రేపు ఈ సమావేశానికి రానున్నారు.



**గౌరవం, మర్యాద తప్పక పెరుగుతుంది**

సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్ రెడ్డి పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ పైరవీల కోసం తిరిగితే ప్రజల్లో, పార్టీలో చులకన అవుతారని సూచించారు. అలాంటి వాటిని వదిలేసి ప్రజల తరఫున పోరాడినట్లయితే గౌరవం, మర్యాద తప్పక పెరుగుతుందని అన్నారు. సొంత అజెండా వదిలేసి ప్రజా అజెండా, పార్టీ అజెండా కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమస్యలపై కొట్లాడితే స్వపక్షంతో పాటు విపక్షం కూడా గౌరవిస్తుందని చెప్పారు. హస్తం పార్టీలో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే సంస్కృతి, స్వేచ్ఛ ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి తమ పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసిన వాళ్లం అవుతామని పార్టీ నాయకులను ఉద్దేశించి రేవంత్ రెడ్డి అన్నారు.

**నాగార్జున సాగర్‌కు ఖర్గే..**

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సోమవారం నాగార్జునసాగర్‌లోని బుద్ధ పూర్ణిమను సందర్శించనున్నారు. అక్కడ బౌద్ధ భిక్షువులకు సంబంధించి జరిగే ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొంటున్నారు. ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్న ఖర్గే.. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో సాగర్‌కు వెళతారు.



# పేదల ఇండ్లను ధ్వంసం చేయొద్దు

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో:**

మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను ధ్వంసం చేయొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ సర్కిల్‌లోని హైదర్షాకోట్ గంధంగూడ, కేకే నగర్ 2, విగేశ్వర్ నగర్ కాలనీ నుంచి మధు పార్క్ వరకు మూసీ సుందరీకరణలో భాగంగా ఇండ్లను కోల్పోతున్న బాధితులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో బాధితులతో మాట్లా డుతూ వారి సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మూసీ సుందరీకరణ ముఖ్యమే కానీ ఇండ్లను ధ్వంసం చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. 20 ఏండ్ల క్రితం నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేయడం తగదన్నారు. ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ప్రభుత్వమే ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వానికి ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు, నీటి బిల్లులు చెల్లిస్తు న్నారని తెలిపారు. నిర్మించుకున్న ఇండ్లపైన ఈఐఎంలు, అప్పులు ఉన్నాయన్నారు. అభివృద్ధి చేయాలే గానీ విధ్వంసం చేయొద్దని తెలిపారు. సుందరీకరణ పేరుతో వేలకోట్ల రూపాయలు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రూ.16వేల కోట్లతో సుందరీకరణ చేయొచ్చని డీపీఆర్ ప్రజెంటేషన్ చేశామ న్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగ్గర ఇలాంటి డీపీఆర్ లేదా అని ప్రశ్నించారు. దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామి గౌడ్, బీఆర్ఎస్ నియోజవర్గ ఇన్‌చార్జి పి.కార్తీక్‌రెడ్డి, బండ్లగూడ, నార్సింగి అధ్యక్షులు నాగరాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు ప్రేమ్‌గౌడ్, మందా రవీందర్‌రెడ్డి, ముక్తార్ పాషా, విష్ణువర్ధన్, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మా ఇండ్లను కూల్చొద్దని సీఎంకు చెప్పండి : చిన్నారి**

మూసీ సుందరీకరణ పేరుతో మా ఇండ్లను కూల్చొద్దని, సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పాలని, కావాలంటే నా కిడ్డీ బ్యాంకు, బొమ్మ తీసుకోవాలని ఓ చిన్నారి ఏడ్చుకుంటూ ఇండ్ల బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన కేటీఆర్‌ను కోరాడు.



# దేశంలో తొలి హైడ్రోజన్ రైలు

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

ఏ దేశ ఆర్థిక, సామాజిక పురోగతికైనా రైల్వేల పాత్రను కీలకంగా పరిగణిస్తారు. భారతీయ రైల్వే కూడా ఇదే వ్యూహంపై ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో దేశంలో మొదటి, ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలును త్వరలో ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానుంది. అందుకే ఈ స్టోరీలో దేశంలోని తొలి హైడ్రోజన్ రైలు ఎక్కడ నుంచి ఎక్కడికి నడుస్తుంది? దానిలో ఉన్న స్పెషల్ ఫీచర్లు ఏంటి? ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తోంది? మొదటి హైడ్రోజన్ రైలు ఏ దేశంలో నడిచింది? ప్రస్తుతం హైడ్రోజన్ రైళ్లు ఏయే దేశాలలో నడుస్తున్నాయి? తదితర విషయాలు తెలుసుకుందాం.

2030 నాటికి కర్బన ఉద్గారాలు జీరోకు తగ్గించేందుకు, డీజిల్, ఎలక్ట్రిక్ ఇంజిన్లపై ఆధారపడటాన్ని తొలగించేందుకు హైడ్రోజన్ రైళ్లను రైల్వే శాఖ తీసుకొస్తోంది. అలాగే హైడ్రోజన్ రైళ్ల వల్ల కాలుష్యం కూడా తగ్గుతుంది. అలాగే ఇవి తక్కువ శబ్దంతో నడుస్తాయి. ఈ ట్రైన్ ట్రయల్ రన్‌ను ఈ ఏడాది ఫిబ్రవరి 25న హరియాణాలోని జింద్‌లో నిర్వహించారు. కాగా, హైడ్రోజన్ రైలు బోగీలను చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్)లో తయారు చేశారు. ఈ ట్రైన్ గంటకు 110 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. బ్రాడ్ గేజ్ ప్లాట్ ఫామ్‌పై ఉన్న ప్రపంచంలోనే అతి పొడవైన రైలు (10 కోచ్‌లు) ఇదే కానుంది. అలాగే అత్యంత శక్తివంతమైన (2400 kW) హైడ్రోజన్ రైలు కూడా ఇదే అవ్వనుంది. దీనికి రెండు 1200 kW డ్రైవింగ్ పవర్ కార్లు (డీపీసీలు) ఉన్నాయి. అంటే ఒకటి ఇంజిన్ ముందు భాగంలో, మరొకటి వెనుక భాగంలో అమర్చి ఉంటుంది. ఇందులో ఎనిమిది ప్యాసింజర్ కార్లు కూడా ఉన్నాయి. అలాగే హైడ్రోజన్ రైలు సౌకర్యాల పరంగా కూడా చాలా అధునాతనంగా ఉంటుంది. దీనికి ఆటోమేటిక్ డోర్లు, డిజిటల్ డిస్‌ప్లేలు ఉంటాయి. ఇంటీరియర్ డిజైన్ కూడా చాలా ప్రత్యేకంగా ఉంటుంది. డీజిల్‌తో నడిచే రైళ్లు గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను విడుదల చేస్తాయి. దీంతో వాయు కాలుష్యం పెరుగుతుంది. ఎలక్ట్రిక్ రైళ్లు నడపాలంటే బాగా ఖర్చుతో కూడుకున్న విషయం. ముఖ్యమైన ఓవర్‌హెడ్ లైన్ మౌలిక సదుపాయాలు అవసరం. తక్కువ ఖర్చుతో హైడ్రోజన్ రైలును నడపొచ్చు. అలాగే ఇది కాలుష్య కారకాలను ఉత్పత్తి చేయదు. దీంతో పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు. అంతే కాకుండా ఈ హైడ్రోజన్ రైలు డీజిల్ ఇంజిన్ల లాగా భారీ శబ్దాలు చేయకుండా చాలా నిశబ్దంగా వెళ్లిపోతుంది. ఒక్కో హైడ్రోజన్ రైలు తయారీకి దాదాపు రూ.80 కోట్ల ఖర్చు అవ్వనుంది. మొదటి హైడ్రోజన్ రైలు హరియాణాలోని జీంద్ నుంచి సోనిపత్ మధ్య నడవనుంది. ఈ రైలుకు ఇంధనం అందించడానికి జింద్‌లో హైడ్రోజన్ ప్లాంట్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్ కోసం రూ.120 కోట్లు ఖర్చు చేశారు. డీజిల్, ఎలక్ట్రిక్ రైళ్లతో పోలిస్తే హైడ్రోజన్ రైళ్లు వేగంగా ప్రయాణిస్తాయి. దీంతో ప్రయాణీకులకు సమయం ఆదా అవుతుంది. అలాగే ఇతర రైళ్లతో పోలిస్తే టికెట్ ధరలు కూడా తక్కువ ఉండే ఛాన్స్ ఉంది. ప్రపంచంలో మొట్టమొదటి హైడ్రోజన్ రైలును జర్మనీ 2018లో పట్టాలపైకి తీసుకొచ్చింది. ఈ రైలులో 150 సీటింగ్ సామర్థ్యం ఉంది. ఇది గరిష్ఠంగా గంటకు 140 కి.మీ వేగంతో ప్రయాణించగలదు. అలాగే 1,000 కి.మీల రేంజ్ వరకు ప్రయాణించగలదు. ఆ తర్వాతి కాలంలో చైనా, జపాన్, ఫ్రాన్స్ తదితర దేశాలు హైడ్రోజన్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి. అలాగే ఇండియాతో పాటు కెనడా, ఇటలీ, సౌదీ అరేబియా, ఆస్ట్రియా, నెదర్లాండ్స్, పోలాండ్, స్వీడన్‌లలో హైడ్రోజన్ రైళ్ల ట్రయల్ రన్స్ పూర్తయ్యాయి. త్వరలో ఆయా దేశాల్లోనే హైడ్రోజన్ రైళ్ల సేవలు అందుబాటులోకి రానున్నాయి.





# భారీగా మావోయిస్టుల లొంగుబాటు

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

స్పెషల్ జోన్ కమిటీ స్థాయి సభ్యుడు వికాస్ సహా 15మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో తొమ్మిదిమంది మహిళలు కూడా ఉన్నారు. మహాసముంద్ జిల్లాలో భద్రతా సిబ్బంది ఎదుట వారంతా లొంగిపోయారని ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ ఆదివారం తెలిపారు. రాయ్ పూర్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ లొంగిపోయిన వారంతా బలంగిర్ బర్గఢ్ మహాసముంద్ విభాగానికి చెందిన వారని, ఈ విభాగం ఛత్తీస్‌గఢ్ - ఒడిశా సరిహద్దుల్లో కీలకంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు వికాస్ మావోయిస్టు సంస్థ వెస్ట్ సబ్ జోనల్ విభాగం కార్యదర్శిగా పనిచేస్తున్నారు. వారి నుంచి ఎకె47 రైఫిల్స్, రెండు సెల్ఫ్ లోడింగ్ రైఫిల్స్ (ఎస్ఎల్ఆర్ఎస్), రెండు ఐఎన్ఎస్ఎస్ రైఫిల్స్, మూడు 303 రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత రెండేళ్లలో 532మంది మావోయిస్టులు మరణించగా, 2,700మందికి పైగా లొంగిపోయారు. సుమారు రెండు వేలమందిని అరెస్ట్ చేశారు.



# మతాన్ని అడ్డుపెట్టుకొని దుష్ప్రచారం తగదు

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

కోకాపేట్‌లోని శారదాపీఠం భూముల వ్యవహారంలో 'సమాచార లోపం' వల్లే గందరగోళం తలెత్తిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆ భూములు పీఠానికే చెందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం అన్నిరకాలుగా అండగా ఉంటుందని స్పష్టంచేశారు. ఆదివారం కోకాపేటలోని శారదాపీఠాన్ని ఆయన సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయం, ఇతర నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని చెప్పారు. తప్పులు దొర్లితే ఎప్పటికప్పుడు సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నామనీ, దానికోసం తమకేం భేషజాలు లేవని అన్నారు. దానిలో భాగంగానే శారదాపీఠం భూముల విషయంలో జరిగిన పొరపాటును వెంటనే సరిదిద్దుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మతాన్ని అడ్డుపెట్టుకొని బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన కొందరు నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బాపు ఘాట్ అభివృద్ధి విషయంలో ప్రజాభీష్టం మేరకే ముందుకెళ్తామనీ, స్థానికులు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.



# మోడీ అవినీతిపరుడు

మొదటి పేజీ తరువాయి

ఇక్కడి నుండే ప్రజలు కాంగ్రెస్‌ను తరిమికొట్టారు. జంతర్‌మంతర్‌కి ఈరోజు చారిత్రాత్మక రోజు కానుంది. నేటి తారీఖును గుర్తుంచుకోండి. నేటి నుండే బిజెపి పతనానికి కౌంట్ డౌన్ ప్రారంభమైంది" అని పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రధాని మోడీచర్యలు తీసుకోరు. ఎందుకంటే ఆయన వ్యక్తిగతంగా అవినీతిలో పాలుపంచుకుంటున్నారు లేదా ఆయన పార్టీ సభ్యులు లేదా స్నేహితులు భారీ స్కామ్‌లలో భాగస్వాములై ఉన్నారు. నేను అవినీతిపరుడిని కాదు. మోడీ అవినీతి చేస్తున్నారు" అని మండిపడ్డారు. తాను పదేళ్లు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నానని, ప్రధాని మోడీ తనపై ఎన్ని దాడులు చేశారో తనకు తెలియదని, అయితే ఒక్క పైసా అవినీతిని కూడా కనుగొనలేదని అన్నారు. "పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న నేను చాలా ఫైళ్లపై సంతకాలు చేశాను. ఢిల్లీ ప్రభుత్వానికి చెందిన ఒక కాంట్రాక్టర్ లేచి నిలబడి కేజ్రీవాల్ నన్ను డబ్బు అడిగారు అని చెప్పినా నేను రాజకీయాలను వదిలేస్తాను" అని అన్నారు. మద్యం పాలసీ కేసులో ఢిల్లీ కోర్టు ఇచ్చి తీర్పుపై ప్రజలను అభినందించాలనుకుంటున్నానని అన్నారు. గత నాలుగేళ్లుగా, మోడీ, అమిత్‌షాలు కుట్రతో ఢిల్లీ ప్రజలను చాలా ఇబ్బంది పెట్టారు. కానీ ఢిల్లీ కోర్టు మోడీజీ మీరు అబద్ధం చెబుతున్నారు. కేజ్రీవాల్ నిజాయితీ పరుడని అన్నారు. ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని 30 ఏళ్ల తర్వాత పూర్తి మెజారిటీతో ప్రభుత్వంగా చేశారు. నేడు బ్యాంకులు, రైల్వేలు, విద్య, ఆస్పత్రులు, గ్రామాలు, ప్రతిరంగం, అన్నీ 12ఏళ్లలో నాశనమయ్యాయి. నేడు మొత్తం ఉత్తరభారతదేశంలో శ్వాసతీసుకోవడం కూడా కష్టంగా మారుతోంది. వాయుకాలుష్య సమస్యను పరిష్కరించలేకపోయారు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మిస్తామని చెబుతున్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం సంగతి సరే .. కనీసం జీవించదగిన భారతదేశాన్ని అయినా తయారుచేయండి" అని మోడీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.




# గ్రేటర్ వరంగల్‌ను ఆరోగ్య నగరంగా మార్చాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు....
- ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి
- ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహణ

**హనుమకొండ, తెలంగాణ చౌరస్తా:**

ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రణతి పాలిక్లినిక్ వారి సహకారంలో హన్మకొండలోని రెడ్డి కాలనీ,గ్రేటర్ వరంగల్ 4 వ డివిజన్ లో మెగా వైద్య శిభిరం నిర్వహించారు.ఉచిత వైద్య శిబిరంలో బీపీ షుగర్,డెంటల్,సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఇండస్ ఫౌండేషన్ సభ్యులు,మెడికల్ క్యాంప్ నిర్వాహకులు క్యాతం సందీప్ కుమార్,కంజుల నితిన్ అధ్యర్యంలో నిర్వహించిన ఈ క్యాంప్ లో 450 మందికి



బీపీ, షుగర్ టెస్ట్ లు చేసి ఉచిత మందులు అందజేశారు.150 మంది డెంటల్,సాధారణ వైద్య పరీక్షలు చేసుకున్నారు.ముఖ్య అతిథిగా హాజరైన బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు,ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీగా పేరుగాంచినప్పటికీ,ఇందులో 70 శాతం నిరుపేద ప్రజలు మురికివాడల్లో నివాసం ఉంటారని,ఎక్కువ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలే నివాసం ఉంటారని, పెరుగుతున్న నగర జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ హాస్పిటల్ సౌకర్యాలు లేకపోవడం,ప్రయివేటు వైద్యం చేసుకునే స్థోమత లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఈ సమస్యను దూరం చేయడానికి,పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రణతి పాలిక్లినిక్,డాకర్ అలియాస్ డెంటల్ క్లినిక్ వారి సహకారంలో హన్మకొండలోని రెడ్డి కాలనీలో మెగా వైద్య శిభిరం నిర్వహించామని తెలిపారు.ఇదే స్పూర్తితో నగరంలోని అన్ని ప్రాంతాల్లో వీలైనంతగా మెగా వైద్య శిబిరాలు పెట్టీ ప్రజలకు సేవ చేయాలని ఇండస్ ఫౌండేషన్ ప్రణాళిక చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇండస్ ఫౌండేషన్ కార్యదర్శి పురుషోత్తం యాదవ్,ఇండస్ ఫౌండేషన్ సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,నారాయణగిరి రాజు,పేశెట్టి యాదగిరి,చింతం శ్రీను,లక్ష్మణ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాదితులందరి ఇందిరమ్మ ఇళ్లు

- డబ్బు వసూలు చేసి భూదాన్ భూముల్లో ఇళ్లు ఇచ్చిన ముఠాను అరెస్టు చేస్తాం
- ఆ డబ్బును తిరిగి బాధితులకు ఇప్పిస్తాం
- బాధితులందరికీ న్యాయం చేస్తామని భరోసా
- రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రభుత్వం
- జిల్లా మంత్రులపై ఇష్టారీతిన మాట్లాడొద్దు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

ఖమ్మం సమీపంలోని వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన నిరుపేదలందరికీ ఈనెల 15వ తేదీలోగా నివాసయోగ్యంగా ఉన్న ప్రాంతాల్లో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. వెలుగుమట్లలో భూదాన్‌కు సంబంధించిన 31 ఎకరాల భూముల్లో నిరుపేదలతోపాటు కొందరు ప్రభుత్వ ఉద్యోగులు, గతంలో ఇందిరమ్మ ఇళ్లు తీసుకున్న వారు పొరుగు జిల్లాల నుంచి కూడా వచ్చి ఉంటున్నారని మంత్రి



తెలిపారు. వీళ్లలో కొందరు ఓ ముఠాకి రూ.30 వేల నుంచి రూ.8 లక్షల వరకు డబ్బు చెల్లించి షెడ్లు నిర్మించుకున్నారని చెప్పారు. ఆ ముఠాను అరెస్టు చేస్తామని అంతేకాక ముఠా వసూలు చేసిన డబ్బును రికవరీ చేసి బాధితులకు చెల్లిస్తామని మంత్రి స్పష్టం చేశారు. వెలుగుమట్ల బాధితులతో ఖమ్మం కలెక్టరేట్ లో ఆదివారం సమావేశమైన మంత్రి పొంగులేటి ఈ మేరకు మాట్లాడారు. బాధితులందరికీ న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి పొంగులేటి విలేకరులతో మాట్లాడుతూ.. భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన 720 కుటుంబాలను గుర్తించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, వెలుగుమట్లలో నష్టపోయిన స్థానిక పేదలందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ముగ్గుపోసి నిర్మిస్తామన్నారు. 15 రోజుల్లో ఈ కార్యక్రమం మొదలవుతుందని తెలిపారు. వీరందరికీ విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలతోపాటు, అంగన్‌వాడీ సెంటర్, ప్రభుత్వ స్కూలు ఏర్పాటు చేస్తామని వారు గౌరవంగా జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జిల్లాకు చెందిన మంత్రులతోపాటు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారని చెప్పారు. గత ప్రభుత్వం పేదలకు న్యాయం చేయలేదని, ఇళ్లు కూల్చి నష్టం చేసిందన్నారు.


జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైనా తప్పుడు ప్రచారాలు చేస్తున్న కొన్ని పత్రికలు, ఛానెళ్లు నిజాలు తెలుసుకోవాలని హితవు పలికారు. వెలుగుమట్లతో పాటు కొన్నిచోట్ల జరుగుతున్న సంఘటనలపై తమ రాజకీయ స్వలాభం కోసం ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీకి ఫండ్‌గా రూ. 100కోట్లు పంపించేందుకు ఈ భూమిని ఖాళీ చేయించినట్టు కొందరు మాట్లాడుతున్నారని.. ఇలా మాట్లాడే వారి చరిత్ర ఏంటో ప్రజల ఎదుట బయట పెడతామని తెలిపారు. శవాలపై చిల్లర ఏరుకునే కొందరు నాయకులు రాజకీయ స్వార్థం కోసం ప్రభుత్వంపై, జిల్లాకు చెందిన మంత్రులపై బురద జల్లడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ఈ పేదలు ఎందుకు గుర్తురాలేదని పొంగులేటి ప్రశ్నించారు. భూదాన్ భూముల్లో ప్రభుత్వానికి సంబంధం లేకుండా అధికారుల అనుమతులు లేకుండా వసూళ్ల ముఠా సభ్యులే డబ్బులు తీసుకొని పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చారన్నారు. ఎదురు ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలకు పాల్పడ్డారని మంత్రి వివరించారు. పేదల నుంచి డబ్బు వసూలు చేసిన ఆ ముఠాను శిక్షిస్తామన్నారు. వెలుగుమట్ల బాధితులకు ఇళ్లు నిర్మించి వారికి గౌరవప్రద జీవితం కల్పించే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.




# 'శ్రీ చైతన్య' పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

**హనుమకొండ, తెలంగాణ చౌరస్తా:**

హనుమకొండలోని నక్కలగుట్టలో గల శ్రీ చైతన్య పాఠశాల హనుమకొండ4 బ్రాంచిలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తాము తయారుచేసిన ఎగ్జిబిట్స్ పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు.విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను క్రీస్తు జ్యోతి హాస్పిటల్ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ దివ్య చైతన్య,మాక్సిల్లో ఫేషియల్ సర్జన్ డాక్టర్ బిల్లుహ, ప్రిన్సిపాల్ నలిని శ్రీ తో కలిసి ప్రారంభించారు. విద్యార్థులు మొత్తం 130 ఎగ్జిబిట్స్ తయారుచేసి ప్రదర్శించారు.ఈ ప్రదర్శనను విద్యార్థుల తల్లి దండ్రులు సందర్శించి,అవి తయారు చేసిన విధానం,మనకు ఉపయోగపడే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు తాము తయారుచేసిన ఎగ్జిబిట్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి.ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ దివ్య



చైతన్య మాట్లాడుతూ....విద్యార్థులు చిన్నప్పటి నుండే సైన్స్ పట్ల మంచి అవగాహన,ఆలోచన విధానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. కొత్త కొత్త ఎగ్జిబిట్స్ తయారు చేసి బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నలిని శ్రీ మా




ట్లాడుతూ....విజ్ఞానమే నా మతం,జీవితాంతం దానినే ఆరాధిస్తానని చెప్పిన విజ్ఞాన ఘని సర్ సివి రామన్ అని,జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా చాణక్య స్కూల్ లో వేడుకలను ఘనంగా నిర్వహించామని తెలిపారు.భారతరత్న,నోబుల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ భౌతిక శాస్త్రంలో సాధించిన కృషిని సివి రామన్ ఎఫెక్ట్ ను ప్రపంచమంతా గుర్తుపెట్టుకుంటారని అన్నారు.భారత గడ్డపై చదువుకొని తలమానికమైన పరిశోధనలు జరిపి సైన్స్ లో దేశ శక్తి,సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి సివి రామన్ అని కొనియాడారు.సైన్స్ అనేది మన దైనందిన జీవితంలో అత్యంత కీలకమైన అంశమని,ఈ ప్రపంచాన్ని శాసిస్తూ నడిపించే శక్తిగా సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.సైన్స్ విద్యార్థుల భవిష్యత్తుకు, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని,ఉన్నత శిఖరాలకు ఎదిగేలా కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం చేతన్,ఆర్ ఐ మనోహర్,జోనల్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు,పాఠశాల ప్రిన్సిపాల్ నలిని శ్రీ,డీన్ ప్రవీణ్,సైన్స్ ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాశాఖ మంత్రి లేకుండానే విద్యా కమిషన్

- విద్యార్థుల భవిష్యత్తును కాల రాస్తున్న రేవంత్ రెడ్డి
- కమిషన్ సిఫార్సు లోపాల పుట్ట
- అమలు చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు..
- బిఆర్ఎస్వి శాతవాహన ఇంచార్జి చుక్క శ్రీనివాస్

**కరీంనగర్, తెలంగాణ చౌరస్తా:**

శాతవాహన యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి భావం యూనివర్సిటీ ఇంచార్జి చుక్క శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో గడచిన రెండు సంవత్సరాలుగా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి నియమించకుండా విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసి ఇప్పుడు వేసిన విద్య కమిషన్ లో అసలు సంబంధమే లేని అధికారులకు వేరే రంగాలకు చెందిన వారిని విద్యా కమిషన్ లో నియమించడం అంటే స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి విద్యాశాఖ మీద రాష్ట్రంలోని విద్యార్థుల మీద ఉన్న శ్రద్ధ ఏపాటిదో తెలుస్తుందని,లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్‌లో...విద్యావేత్తలు, అనుభవం ఉన్న టీచర్లు, పిల్లల మనస్తత్వం తెలిసిన చైల్డ్ సైకాలజిస్టులు,సబ్జెక్ట్ నిపుణులు లేకుండానే రాష్ట్రానికి ఏకంగా ఒక కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచన.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని మండిపడ్డారు. కొత్త విద్యా విధానం విషయంలో..తెలంగాణలోని విద్యార్థులు,తల్లిదండ్రులు,టీచర్లు పారదర్శకతను కోరుకుంటున్నారని,తెలంగాణ విద్యా కమిషన్ లో స్కూల్ పిల్లలకు గాని కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఒక్కరైనా ఉన్నారా అసలు ఎడ్యుకేషన్ లో పిహెచ్డి చేసిన వాళ్లు కానీ స్కూల్ సిలబస్ తయారీలో గాని కోర్ సైన్స్ సబ్జెక్టుల్లో నిపుణులు గాని ఈ కమిషన్లు ఒక్కరైనా ఉన్నారా అని ప్రశ్నించారు.విద్యాశాఖ కమిషన్ రాష్ట్రంలో ఎక్కడెక్కడ మేధావులు అభిప్రాయాలు,విద్యావేత్తల అభిప్రాయాలు,విద్యార్థి సంఘాల అభిప్రాయాలు, తల్లిదండ్రుల అభిప్రాయాలు, ఏ పాఠశాలలో ఏ యూనివర్సిటీలో ఎక్కడెక్కడ ఎవరెవరి అభిప్రాయాలు తీసుకుని ఆ నివేదికను రూపొందించారు అనే విషయం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 35 శాతం నుంచి 45 శాతం పెంచాలని సిఫారస్ వెబ్సైట్ రద్దు మార్కుల ఆధారంగా సీట్లు లాంటి సిఫార్సులు ప్రైవేట్ కళాశాలకు మద్దతిస్తుందని మండిపడ్డారు.కమిషన్ పేర్కొన్న విషయాలలో విద్యార్థి సంఘాలకు ఎన్నికల నిర్వహణ ప్రైవేట్ విద్యా సంస్థలలో అధిక ఫీజుల దోపిడీ నివారణ మినహాయిస్తే కమిషన్ ఇచ్చిన నివేదిక లోపాల పుట్ట అని మండిపడ్డారు.విద్యాశాఖ మీద కనీసం అవగాహన లేని వ్యక్తులు ఒక నివేదిక రూపొందించడం పట్ల రాష్ట్రంలోని విద్యార్థి సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన గురవుతున్నారన్నారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా శాఖ మంత్రి లేకుండా విద్య కమిషన్ వేయడం ఆ కమిషన్ నివేదిక రూపొందించడం లోపాల పుట్టగా ఉన్న విద్యాశాఖ ఇచ్చిన కమిషన్ నివేదిక సిఫారసులను అమలు చేస్తామంటే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని చుక్క శ్రీనివాస్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్,ఎస్ఆర్ఆర్ కళాశాల అధ్యక్షుడు నాయిని అన్వేష్, శివ,దేవుని ఆంజనేయులు, విక్రమ్ లు పాల్గొన్నారు.



# బంగాల్ విముక్తి చేయడమే లక్ష్యం

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

అవినీతిలో కూరుకుపోయిన మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వ దుష్పరిపాలన నుంచి బంగాల్ ను విముక్తి చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. బంగాల్ ప్రజలు ప్రస్తుతం రాష్ట్రంలో పెను మార్పు కోసం తహతహలాడుతున్నారని, నిజమైన 'పరిబోర్తన్' (మార్పు) కోసం ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఆదివారం కూచ్ బెహార్లో పార్టీ చేపట్టిన 'పరిబోర్తన్ యాత్ర' ప్రారంభించిన ఆయన, మమతా బెనర్జీ సర్కార్ పై విమర్శలు గుప్పించారు.

ఎస్ఐఆర్ చేపట్టి ఓటర్ల జాబితాలోని అక్రమ చొరబాటుదారులను తొలగించే ప్రయత్నం ఎలక్షన్ కమిషన్ చేస్తే, దానిని మమతా బెనర్జీ అడ్డుకునే ప్రయత్నం చేశారని నితిన్ నబీన్ ఆరోపించారు. "మమతా బెనర్జీ తన పార్టీ ఓటు బ్యాంకును కాపాడుకోవడం కోసం, ఓటర్ల జాబిలోని చొరబాటుదారులకు రక్షించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లారు" అని విమర్శించారు. అయితే ఈసీ మాత్రం బంగాల్ యువత ఉద్యోగులను కొల్లగొడుతున్న సుమారు 50 లక్షల మందికిపైగా అక్రమ చొరబాటుదారుల పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించామని, రాష్ట్రంలో అక్రమ వలసదారుల కాలం చెల్లిందని అన్నారు. ఎస్ఐఆర్ పూర్తి చేసిన తర్వాత బంగాల్ ఓటర్ జాబితా నుంచి 63.66 లక్షల పేర్లను తొలగించినట్లు ఈసీ ఇంతకు ముందే ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. మమతా బెనర్జీ ఓటర్ల జాబితాలోని చొరబాటుదారులను కాపాడుకోవడం కోసం కోర్టులకు పరుగులు తీశారు. ఎందుకంటే వారే ఆమె పార్టీకి ఓటు బ్యాంక్. కానీ రాష్ట్రంలో మహిళలు అవమానాలకు గురవుతుంటే మాత్రం, ఆమె కళ్లు మూసుకున్నారు' అని నితిన్ ఆరోపించారు. చొరబాటుదారులను ఉద్దేశించి మాట్లాడుతూ, 'బంగాల్ నుంచి మిమ్మల్ని తరిమేసే సమయం ఆసన్నమైంది' అని అన్నారు.

**ఏకంగా 63.66 లక్షల ఓటర్ల తొలగింపు**

బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈసీ శనివారం అధికారిక గణాంకాలు విడుదల చేసింది. గతేడాది నవంబర్లో ప్రారంభించిన ఎస్ఐఆర్ ద్వారా 63.66 లక్షల ఓటర్ల పేర్లను (మొత్తం ఓటర్లలో 8.3 శాతం) తొలగించామని స్పష్టం చేసింది. దీనితో రాష్ట్ర ఓటర్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 7.04 కోట్లకు చేరింది. 2002 తరువాత జరిగి ఈ భారీ ప్రక్షాళనలో మరో 60.06 లక్షల మంది ఓటర్లను అండర్ అడ్జుడికేషన్ విభాగంలో ఉంచారు. వీరి అర్హతపై మరికొన్ని వారాల్లో న్యాయ విచారణ జరగనుంది. ఇది నియోజకవర్గాల స్థాయి సమీకరణాలను మరింత మార్చే అవకాశం ఉంది. 2025 డిసెంబర్ 16న ప్రచురించిన ముసాయిదా జాబితాలో మరణం, వలసలు, నకిలీ నమోదులు, ఆచూకీ లేని కారణాలతో 58 లక్షల పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించారు. కాగా తాజా విచారణ, అభ్యంతరాల స్వీకరణ తర్వాత ఫారమ్7 ద్వారా మరో 5.46 లక్షల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తీసేశారు. అంటే మొత్తంగా 63.66 లక్షల పేర్లను అధికారికంగా తొలగించారు.



## చేవెళ్ల ఆర్డీవోకు నూతన పాలకవర్గం శుభాకాంక్షలు

**చేవెళ్ల,తెలంగాణ చౌరస్త**

చేవెళ్ల ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన పార్థ సింహారెడ్డిని మున్సిపల్ నూతన పాలకవర్గం శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ బండారి శైలజాగిరెడ్డి, కృష్ణానాయక్,మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు అత్తెల్లి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో మున్సిపల్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, స్థానిక సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆర్డీవో సూచించారు.మున్సిపల్ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు, పెండింగ్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



## ఇంటికి చేరిన మల్లోజుల

- 45 ఏళ్ల తర్వాత పెద్దపల్లికి
- కుటుంబ సభ్యుల ఆప్యాయ పలకరింపులు

**పెద్దపల్లి,తెలంగాణ చౌరస్తా:**

45 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు మల్లోజుల కోటేశ్వర రావు సొంత ఊరు సొంత గూటికి చేరుకున్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన ఇంటికి మల్లోజుల భార్య తార తో కలిసి వచ్చారు. సోదరుడు అంజయ్యతో పాటు కుటుంబ సభ్యులు మల్లోజులను ఆప్యాయంగా పలకరించి ఆలింగనం చేసుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 1980లో సొంత ఊరిని కుటుంబ సభ్యులను విడిచి ఉద్యమ బాట ఎంచుకుని మల్లోజుల వేణుగోపాలరావు అడవి బాట పట్టాడు. ఉద్యమ ప్రస్థానంలో అంచలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయి వరకు ఎదిగారు. ఇటీవల మల్లుజుల లొంగిపోయిన సంగతి విధితమే. సుదీర్ఘ విరామం అనంతరం మల్లుజుల స్వగ్రామానికి రావడం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చర్చనీయాంశమైంది.



## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది

- చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీమ్ భరత్

**చేవెళ్ల తెలంగాణ చౌరస్తా:**

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నిజమైందని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ అన్నారు. శంకర్‌పల్లి మండల పరిధిలోని దోబీపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఆయన ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని, పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించారని తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ పేదలకు ఇళ్లు మంజూరు చేసి, వారి సొంతింటి కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.పేదల కోసం దేవుడిలా నిలబడి, వారి భవిష్యత్తు భద్రతకు బాటలు వేసిందని ఆయన అభిప్రాయపడ్డారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గ్రామాల్లో నివసించే నిరుపేదలకు స్థిర నివాసం కల్పించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, సుశీల, శంకర్ సర్పంచ్ రాఘువేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ అంతారం శ్రీనివాస్, వార్డ్ సభ్యులు కొనింటి శశికాంత్, ఎం. రామ్



రెడ్డి, బి. విట్టల్, రైమ్ పాషా, ఇసుఫ్, సేవాలాల్ అధ్యక్షులు నసీరోద్దీన్, పెంటా రెడ్డి, పలుగుట్ట నర్సింలు, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి అజాజ్, కౌన్సిలర్ సమీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, శివ యాదవ్, భరత్, వెంకటయ్య, కావలి గోపాల్, సాయి రాజశేఖర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, షేక్ రహీమ్, రాంరెడ్డి, సాయి శంకర్, లక్ష్మారెడ్డి, నర్సింలు, యూసఫ్, వెంకటరెడ్డి, గోపాల్ తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సంగారెడ్డి,తెలంగాణ చౌరస్తా :**



దాదాపు 36 ఏళ్ల తర్వాత తమ స్నేహితులు, చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సందడిగా గడిపారు. చౌటకూర్ మండలం శివంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని మల్లేపల్లిలోని ఆర్ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. దాదాపు 36 ఏళ్ల తర్వాత తమ స్నేహితులు చదువు చెప్పిన గురువులను కలిసి చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ సందడిగా గడిపారు. ఈ సందర్భంగా తమ గురువులను సన్మానించి వారి ఆశీర్వాదాలను పొందారు. ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తమపై విద్యార్థుల ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజమౌళి, శివప్రసాద్, బాలనాగిరెడ్డి, విద్యార్థులు భాస్కర్ వర్మ, దేవరాజ్, రవి, సుదర్శన్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ ఎస్.ఎస్.సి టాలెంట్ టెస్ట్ విజయవంతం

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**


భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఎస్.ఎస్.సి టాలెంట్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించారు.స్థానిక స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ పేపర్ విడుదల చేస్తూ ,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు భాను ప్రసాద్,పవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి.దానికి భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని,ఎస్ఎఫ్ఐ అంటే ఎప్పుడు పోరాటాలే కాదు,విద్యార్థులు అన్ని రంగాల్లో ఆటల్లో పాటల్లో చదువులో ముందుండే విధంగా ప్రతి అంశాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజన్ మహిళ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మధుమోహన్,వారి బృందం హాజరు కావడం జరిగింది. టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బాలాజీ, మోహన్,ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్,మహేష్,అశోక్, రాజు,వందల మంది విద్యార్థులు హాజరు కావడం జరిగింది.



## పట్నం రాజేందర్ రెడ్డికి ఘన నివాళి

**చేవెళ్ల,తెలంగాణ చౌరస్తా:**

దివంగత ప్రజానాయకుడు పట్నం రాజేందర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాజేందర్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండి పోరాడిన నాయకుడని కొనియాడారు. అభివృద్ధి దిశగా తీసుకున్న నిర్ణయాలు, ప్రజలతో ఉన్న అనుబంధం ఆయనను ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయని అన్నారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ఆయన రాజకీయ జీవితానికి మూలస్థంభమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పారదర్శక పాలన,ప్రజా సంక్షేమం లక్ష్యాలుగా పనిచేసిన ఆయన సేవలు ఎప్పటికీ స్మరణీయమని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యతగా భావించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.



## డిజిటల్ మార్కెటింగ్ తో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

- జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

**పటాన్ చెరు,తెలంగాణ చౌరస్తా :**

డిజిటల్ మార్కెటింగ్ ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సూచించారు. సంగారెడ్డి జిల్లా భారతి నగర్ డివిజన్ లో డిఎంఎస్ సమృద్ధి సంస్థ ఫౌండర్ డా. అశ్లీషా ఏదల ఏర్పాటు చేసిన డిజిటల్ మార్కెటింగ్ ప్రదర్శనశాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిఎంఎస్ సమృద్ధి సంస్థ మహిళలకు డిజిటల్ మార్కెటింగ్ లో శిక్షణ ఇస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందించడం అభినందనీయమన్నారు. ఎనిమిది సంఘాలు ఏర్పాటు చేసి హైదరాబాదు పరిసర ప్రాంతాలలో మహిళలకు డిజిటల్ మార్కెటింగ్ ద్వారా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేలా



కృషి చేయడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు డిజిటల్ మార్కెటింగ్ ద్వారా వ్యాపారాభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంఎస్ సంస్థ అధ్యక్షురాలు రమా శ్రీనివాస్, గ్రోత్ ఆఫీసర్ వాసంతి చందా, ట్రైనింగ్ ఆఫీసర్ సుజిత, ట్రెజరర్ అనిత, సభ్యురాలు జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## చదువుకో తెలంగాణ పోస్టర్‌ను ఆవిష్కరణ

- శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ డి.సరస్వతీ జనార్ధన్

**మద్దూర్,తెలంగాణ చౌరస్తా:**

నారాయణపేట జిల్లా,మద్దూర్ మండల పరిధిలోని మున్సిపల్ చైర్మన్ డి.సరస్వతీ జనార్ధన్ చేతుల మీదుగా మార్కెట్ చైర్మన్ ముద్ది భీములు,సీనియర్ నాయకులు జీడి వెంకట్ రాములు,నిడ్జింత చందు,రాజు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ "చదువుకో తెలంగాణ" పోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సరస్వతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అందిస్తున్న గొప్ప అవకాశమని,తెలంగాణ రాష్ట్ర స్థాయిలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మొదటి ర్యాంక్ పొందిన వారికి ఐదు లక్షల నగదు బహుమానం,రెండవ స్థానాన్ని పొందిన వారికి మూడు లక్షల బహుమానం,ప్రతి జిల్లా టాపర్ కు రెండు లక్షల నగదు బహుమానం అలాగే ప్రతి నియోజకవర్గ టాపర్ కు ఒక లక్ష నగదు బహుమానం ప్రతి మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన ప్రతి విద్యార్థికి పదివేల నగదు బహుమానం అందజేయబడుతుందని తెలియజేశారు.



## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- బిఆర్ఎస్ నాయకులు అనిల్ రెడ్డి

**కూకట్ పల్లి,తెలంగాణ చౌరస్తా:**

శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ప్రజాసమస్యలపై ప్రత్యేక పాదయాత్ర చేపట్టారు.మొదటి రోజు కార్యక్రమంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఫేజ్ 1తో పాటు వాంబే కాలనీలో సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి, సతీష్ రావు ప్రజల మధ్యకు వెళ్లి ఇంటింటికీ తిరుగుతూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మురుగు నీరు వీధుల్లో నిల్వ ఉండటంతో దుర్వాసన, దోమల పెరుగుదల, ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని కాలనీ వాసులు వారికి వివరించారు. స్థానికుల వేదన విన్న నాయకులు సమస్యలను తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజలతో మమేకమై ఆందోళనలు చేపడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు ఎమ్మెల్యే , మాజీ కార్పొరేటర్ తమ సమస్యలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన కాలంలో ప్రాథమిక సదుపాయాలపైనా నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు.



## పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- మోకు దెబ్బ గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొలగాని మహేష్ గౌడ్

**తొర్రూరు-తెలంగాణ చౌరస్తా:**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు గౌడ కులస్తులు కృషి చేయాలని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొలగాని మహేష్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని పత్తేపురం శివారులో సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బాల మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొదటి వార్షికోత్సవం సందర్భంగా సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌడ కులస్తుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ఐక్యంగా ఉండాలని అన్నారు. పాపన్న గౌడ్ బాటలో ప్రతి గౌడ కులస్తులు నడవాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గౌడ కులస్తులకు సక్రమంగా అందే విధంగా కృషి చేయాలి అన్నారు. ప్రతి ఒక్కరూ పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు మందపురి హరిబాబు, మండల ప్రధాన కార్యదర్శి బండారి వెంకట్ గౌడ్, కోశాధికారి బొలగాని మహేష్ గౌడ్, గౌరవ సలహాదారులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, తాళ్ల పెల్లి బిక్షం గౌడ్, మోడం సోమ నరసయ్య, మొగుళ్ళ లింగన్న గౌడ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడితో లాభాలు

- మహారాష్ట్ర, కర్ణాటక రైతుల అద్భుత ఫలితాలు
- సేంద్రియ వ్యవసాయ అవగాహన సదస్సు విజయవంతం

**పెద్దపల్లి,తెలంగాణ చౌరస్తా :**
రసాయనాల వినియోగం వలన భూమి సారాన్ని కోల్పోయి భవిష్యత్ లో పంటల పెంపకానికి ఉపయోగకపడక పోవచ్చునని భారత మాజీ సైనికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం రాఘవపూర్ లోని రెడ్డి ఫంక్షన్ హాల్లో సేంద్రియ వ్యవసాయంపై రిటైర్డ్ ఆర్మీ, బ్రాహ్మణ పల్లి సర్పంచ్ మేకల రోజారాణి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్వర కోఆపరేటివ్ సోసైటీ పవర్ అండ్ ప్రాసెసింగ్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ శివాజీలాల్ జోలే, డైరెక్టర్ ఎల్లప్ప, పున్నప్ప మాట్లాడుతూ... సేంద్రియ వ్యవసాయం ద్వారా అధిక దిగుబడితో కూడిన లాభాలను రైతులు పొందవచ్చునన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రైతులు సేంద్రియ వ్యవసాయం ద్వారా అద్భుత ఫలితాలను రాబడుతున్నారని వివరించారు. కల్తీలేని పోషకాలతో కూడిన పంటలను పండించే విధంగా చూడటమే తమ ఉద్దేశ్యమన్నారు.దేశవ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో శ్రీవెంకటేశ్వర కోఆపరేటివ్ సోసైటీ పవర్ అండ్ ఆగ్రో ప్రాసెసింగ్ లిమిటెడ్ ద్వారా మాజీ సైనికులు, రైతులు ఒక వేధిక మీదకు వచ్చి కార్యక్రమాలు చేపడుతున్నట్లు విజయ్ తెలిపారు. జిల్లాలోని రైతులందరూ తమ సంస్థలో సభ్యత్వం పొందాలని కోరారు. రైతుల పిల్లలకు వ్యవసాయ రంగంలో మెలుకువలు నేర్పించి సేంద్రియ విధానంపై పట్టు సాధించేలా చేస్తామని పేర్కొన్నారు. ఈ సదస్సులో రిటైర్డ్ ఆర్మీలు మంథని రమేష్, వెలిశెట్టి సంతోష్ కుమార్, అప్పన్నపేట సర్పంచ్ ఆరె సంతు, దేవునిపల్లి సర్పంచ్ బొక్కల సంతు, పలు గ్రామాల సర్పంచులు, మాజీ సైనికులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# తక్కువ ఫీజుతో నిరుద్యోగ అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ

- పెద్దపల్లిలో ఆర్ఈఎస్ఈటి కేంద్రం ప్రారంభం
- అడ్మిషన్లు ప్రారంభమైనట్లు నిర్వహకుల వెల్లడి

**పెద్దపల్లి,తెలంగాణ చౌరస్తా :**
ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఉద్యోగాల కోసం చదువుతున్న అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చే టీచర్ తోడయితే లక్ష్యాన్ని చేరుకోవడం సులభమవుతుందని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ నూగిళ్ళ మల్లయ్య అన్నారు. జిల్లాకేంద్రంలో రాజయ్య ఎడ్యుకేషనల్ సోసైటీ ఫర్ ఎగ్జామినేషన్ ట్రేనింగ్ సెంటర్ ను బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉషతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఫిట్ అండ్ ఫ్యూచర్ ద్వారా ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, స్కిల్ డెవలప్‌మెంట్, ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూషన్లను ఏకంచేసి, విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణించేలా మార్గనిర్దేశం ఆర్ఈఎస్ఈటి తోడ్పడుతుందన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. తమ సంస్థలో అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు డైరెక్టర్ వొల్లె ప్రీతిఉదయ్ తెలిపారు. దాతలు ముందుకు వస్తే ఉచిత శిక్షణ ఇవ్వడానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు వివరించారు. అంతకుముందు జిల్లా వాలీబాల్ అసోసియేష్ అధ్యక్షులు రాజయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మొలుగూరి కమల్, ఫణీంద్రభూపతి, అనూష, సుల్తానాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ చిరంజీవి, ఆర్ఎఫ్సీఎల్ హెచ్ఆర్ సోమనాథ్, పెటా అధ్యక్షుడు సురేందర్, ఫిట్ అండ్ ఫ్యూచర్ అధ్యక్షుడు మచ్చా రాహుల్, ఉపాధ్యక్షుడు కల్వల చరణ్, రక్షణ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సుజిత, ది లైబ్రరీ కంపెనీ అధినేత శరత్ చంద్ర, డేటా సైన్స్ పూర్వ విద్యార్థి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# దర్శన్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించండి

- ఎమ్మెల్సీ అంజిరెడ్డికు విన్నవించిన కాలనీవాసులు

**పటాన్ చెరు, తెలంగాణ చౌరస్తా :**
సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ లోని దర్శన్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కాలనీ వాసులు విన్నవించారు. ఆదివారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి స్వగృహంలో వారు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్శన్ కాలనీలో యేండ్ల నుంచి నివసిస్తున్నామని, ఇక్కడ కనీస మౌలిక సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీరు, సీసీ రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వర్షాకాలం సీజన్ లో రోడ్డు లేక రాకపోకలకు నానా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు.

**స్పందించిన ఎమ్మెల్సీ..**
స్థానికుల సమస్యను విన్న ఎమ్మెల్సీ వెంటనే స్పందించారు. జీహెచ్ఎంసీ డీఈ వెంకటరమణతో ఫోన్ లో మాట్లాడారు. సీసీ రోడ్లు, డ్రింకింగ్ వాటర్ అందించేందుకు సంబంధించిన పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వెంటనే కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. దీనికి డీఈ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# సుభాన్ రెడ్డిని పరామర్శించిన సీపీఐ నేతలు

**చేవెళ్ల తెలంగాణ చౌరస్తా:**
చేవెళ్ల మున్సిపల్ లోని సీపీఐ చేవెళ్ల నియోజకవర్గ సీనియర్ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బానోరి సుబ్బారెడ్డిని పరామర్శించేందుకు సీపీఐ జాతీయ నాయకురాలు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశపద్మ విచ్చేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సుభాన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని ఆమె స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, సీపీఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, సీపీఐ చేవెళ్ల సీనియర్ నాయకుడు ప్రబులింగం తదితరులు పాల్గొన్నారు. నాయకులు సుభాన్ రెడ్డికి ధైర్యం చెప్పి,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులతో మాట్లాడి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

- 7వ వార్డ్ కౌన్సిలర్ భరత్

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:**
నారాయణపేట జిల్లా పట్టణంలో 7వ కౌన్సిలర్ భరత్ ఏర్పాటు చేసిన రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులో ప్రత్యేకంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సుఖసంతోషాలతో ఐక్యమత్తంగా రంజాన్ వేడుకలు జరుపుకోవాలని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇఫ్తార్ విందులో పట్టణ అధ్యక్షులు విజయసాగర్, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,మైనారిటీ పట్టణ అధ్యక్షులు మహే మూద్ అన్సారీ,మైనార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఆరిఫ్ ఖాద్రి,మైనార్టీ కార్యవర్గ సభ్యులు ఫిరోజ్ హుస్సేన్ అజహర్, సయ్యద్ నయీం, షానవాజ్, షబ్బీర్,యూసుఫ్,వాజిద్దీన్,తాజుద్దీన్,నదీమ్,పట్టణ సీనియర్ నాయకులు పళ్ళ వెంకట్ రాములు,శేఖర్ రెడ్డి,గట్టు రఘు,రఘు(మహేష్),సోషల్ మీడియా నిర్వాహకులు శరత్,చెన్నారెడ్డి, 7వ వార్డ్ ముఖ్య కార్యకర్తలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# రాష్ట్రపతి నిలయంలో కోదాడ బాలికల నృత్య ప్రదర్శన

- సర్టిఫికెట్లతో సత్కరించిన అధికారులు
- నిర్వాహకులు తల్లిదండ్రులు ఆనందం

**తెలంగాణ చౌరస్తా కోదాడ**
హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయం వేదికగా ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో కోదాడకు చెందిన బాలికలు అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శన అందించారు. కూచిపూడి కళానికేతన్ ఇన్‌స్టిట్యూట్, కోదాడకు చెందిన మాస్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రదర్శన ప్రేక్షకులను ముగ్ధులను చేసింది. సాంప్రదాయ సౌందర్యంతో, లయబద్ధమైన అడుగులతో బాలికలు తమ ప్రతిభను చాటుతూ అందరినీ ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను రాష్ట్రపతి నిలయం అధికారులు సర్టిఫికెట్లతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.




# నగరంలో అంబలి పంపిణి

**తెలంగాణ చౌరస్తా,హైదరాబాద్:**
హైదరాబాద్ మహానగరంలో వాహనంలో సంచరిస్తూ బాటసారులు,వాహనదారులు ,కూలీలు, నిరాశ్రయులకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోషకాహారంతో కూడిన అంబలి పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నర్సింగ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్‌లో ఏం జరిగింది..?

- డైరెక్టర్ల పై ... మంత్రి సీరియస్
- 20 కోట్ల రూపాయలు ఏమైనట్లు
- సెంటర్లు ఫుల్... విద్యార్థులు నిల్
- సిలికాన్ తంబ్ తో ... ఏం పని
- విదేశాలకు ఎంతమంది విద్యార్థులు వెళ్లారు
- ట్రైనింగ్ సెంటర్స్ లెక్కలు చెప్పాలి
- ప్రభుత్వం తక్షణమే వీటి పైన విచారణ చేపట్టాలి
- పూర్తి ఆధారాలతో ప్రభుత్వానికి ఫిర్యాదు
- డా. మాసారం ప్రేమ్ కుమార్ సీ.జే.ఎస్ అధ్యక్షులు

**తెలంగాణ చౌరస్తా, హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ & ఎంఎస్సీ నర్సింగ్ పూర్తయిన విద్యార్థులకు తెలంగాణ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఫర్ నర్సింగ్ అధ్వర్యంలో విద్యార్థులకు ఆరు నెలల పాటు IELS మరియు TOFEL లో శిక్షణ ఇచ్చి విదేశాలకు పంపించాలి. మన రాష్ట్రం నుండి ఎంతమంది నర్సింగ్ విద్యార్థులు విదేశాలకు వెళ్లారు అనే ప్రశ్నలకు ప్రభుత్వ అధికారులు ,సెంటర్ల యాజమాన్యాలే సమాధానం చెప్పాలి. విద్యార్థులు ట్రైనింగ్ సెంటర్లకు హాజరవ్వకుండానే సిలికాన్ తం బ్ ఉపయోగించి అటెండెన్స్ ను సేకరించి, మధ్యవర్తులకు లంచం ఇచ్చి, ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లను అప్లోడ్ చేశారని ఆరోపణలు వస్తున్నాయి.

**12 నుంచి 20 కోట్ల కుంభకోణం**
విద్యార్థులకు ఎలాంటి ట్రైనింగ్ ఇవ్వకుండా సర్టిఫికెట్లను అప్లోడ్ చేసి 12 నుంచి 20 కోట్ల రూపాయలను డ్రా చేశారని ఇప్పటికే బయట పడ్డట్టు గా తెలుస్తుంది.రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ ఈ నిధుల పైన ఆరా తీసి సంబంధిత సెంటర్ ల డైరెక్టర్ల పైన సీరియస్ అయినట్టుగా సమాచారం. తెలంగాణలో ఉన్నటువంటి నర్సింగ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ల పైన విచారణ చేపట్టి నిధులు ఎక్కడికి మళ్లాయో, ఎలా ఖర్చు పెట్టారో లెక్కలు అన్ని బయటపెట్టి కఠినమైన చర్యలు తీసుకోవాలని సీజేఎస్ అధ్యక్షులు డా.మాసారం ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు.





# క్రీడలతో ఆరోగ్యకరమైన జీవితం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బీరంగూడలో ఘనంగా ముగిసిన మల్లికార్జున హిల్స్ ప్రీమియర్ లీగ్

**పటాన్ చెరు, తెలంగాణ చౌరస్తా :**
క్రీడలతో ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని మల్లికార్జున హిల్స్ కాలనీలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మల్లికార్జున హిల్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో వ్యక్తుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధాలు పెంపొందించడంలో ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో శారీరక శ్రమ లేకపోవడం మూలంగా అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ప్రతి రోజు గంటసేపు వ్యాయామానికి సమయం కేటాయించి ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించాలని కోరారు. ప్రతి సంవత్సరం మల్లికార్జున హిల్స్ ప్రీమియర్ లీగ్ పేరుతో క్రీడా పోటీలు నిర్వహించడం పట్ల నిర్వాహకులు నందారం రమేష్ గౌడ్ ను ఆయన అభినందించారు. అనంతరం విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల సంఘం
# రాష్ట్ర కన్వీనర్ గా ఎండి రహీం

- నియామకం పత్రం అందజేసిన వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి

**సికింద్రాబాద్,తెలంగాణ చౌరస్తా:**

తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గా ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి ఎండి. రహీంని నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి శనివారం జరిగిన తెలంగాణ ఉద్యమకారుల మీడియా సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు.రాష్ట్ర అన్ని జిల్లాల నుంచి వచ్చిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సమక్షంలో ఎండి రహీంకి తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గా నియమించారు. ఈ సందర్భంగా ఎండి రహీం మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గా నన్ను నియమించిన వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ ఉద్యమకారులకు రావలసిన సంక్షేమ ఫలాలను వచ్చే వరకు తమ పోరాటం ఆగదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు భాగంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం ఉద్యమకారులకు పింఛన్ ఉద్యమకారులకు గుర్తింపు కార్డు సాధించేవరకు మలిదశ ఉద్యమకారులను ఐక్యం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తానని చెప్పారు.రానున్న రోజుల్లో ఉద్యమకారులు ఐక్యమై తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రాజకీయ శక్తిగా ఎదుగుతామని అన్నారు. అస్సాం రాష్ట్రంలో ఉద్యమకారుల వలె తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమ నేత డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో మరో రాజకీయ పార్టీ పెట్టడానికి సిద్ధం కావాలని మలిదశ ఉద్యమకారులకు పిలుపునిచ్చారు.






# సన్‌షైన్ స్కూల్ లో ఘనంగా విజ్ఞానకళా ప్రదర్శన

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గల సన్‌షైన్ స్కూల్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని విజ్ఞాన-కళా ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ హాజరుకాగా,పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన,కళా ప్రాజెక్టులను ముఖ్య అతిథులు పరిశీలించారు. విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు,ప్రయోగాలు, చిత్రకళా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.చిన్న వయసులోనే విద్యార్థులు ప్రదర్శించిన సృజనాత్మకత, ఆలోచనా విధానం ప్రశంసనీయమని అతిథులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ....జాతీయ విజ్ఞాన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించి, విజ్ఞానం మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రతి విద్యార్థిలో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలని,కొత్త ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని సూచించారు.పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మాట్లాడుతూ... విజ్ఞానం సమాజ అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు.విద్యార్థులు విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించుకుని భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తోడ్పడాలని ప్రోత్సహించారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి,వారి సృజనాత్మక ఆలోచనలను అభినందిస్తూ ధైర్యంగా ముందుకు సాగాలని,విజ్ఞాన రంగంలో గొప్ప విజయాలు సాధించాలని విద్యార్థులను ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## బీసీలకు నామినేటెడ్ పదవుల్లో
# 50 శాతం అవకాశం కల్పించాలి

- కాంగ్రెస్ పేరుకే సామాజిక న్యాయం...ఆచరణలో మాత్రం శూన్యం.
- నేడు రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన సందర్భంగా
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ విజ్ఞప్తి.

**సికింద్రాబాద్, తెలంగాణ చౌరస్తా:**

బీసీలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అవకాశం కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు.మార్చి 2న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటిస్తున్న సందర్భంగా ఆదివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద లింగంగౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆశలకు ఆశయాలకు అనుగుణంగా ఇక్కడున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పనిచేయడం లేదని పేర్కొన్నారు. కేవలం ఒకే ఒక సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తూ జనాభాలో సగానికి పైగా ఉన్నటువంటి బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకి సామాజిక న్యాయం కానీ దానిని ఆచరణలో మాత్రం చూపడం లేదన్నారు.రాహుల్ గాంధీ గారేమో సామాజిక న్యాయమని చెప్పి భారతదేశ మంతా తిరుగుతూ జనాభాలో ఎవరు ఎంత శాతం మంది ఉన్నారో వారికి అంత శాతం పదవులు న్యాయం దక్కాలని అంటూంటే తెలంగాణలో మాత్రం అలాంటి పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ అయ్యి నామినేట్ పదవులు బీసీలకు జనాభా దామాషా ప్రకారం 50 శాతం పదవులు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్, శివ యాదవ్,గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు యంగలి గోపి గౌడ్, అరవింద్, నాగరాజు దండెంపల్లి మనోజ్ , పాల్గొన్నారు.



# వన్య ప్రాణులను వేటాడడం నేరం

- అడవి పందిని చంపిన వ్యక్తి
- అదుపులోకి తీసుకున్న ఎస్సై వెంకటేష్

**కాల్వ శ్రీరాంపూర్,తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని పెద్దరాత్‌పల్లి గ్రామంలో పోలీసు వారు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా,పల్లపు నర్సయ్య అనే వ్యక్తి తన ఎక్సల్ బండిపై అడవి పందిని తీసుకెళ్తూ కనిపించగా ,అతన్ని విచారించి,అదుపులోకి తీసుకున్నట్లు కాల్వశ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ తెలిపారు.అతను ఒక అడవి పందిని పెద్దరాతుపల్లి అడవిలో ఎలక్ట్రిక్ షాక్ పెట్టి చంపానని,దాని మాంసం ఎక్కువ డబ్బులకు అమ్ముకుందామని వెళ్తున్నానని నర్సయ్య నేరం ఒప్పుకోవడం జరిగిందన్నారు.అతన్ని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి తదుపరి చర్యల నిమిత్తం అప్పగించామని ఆయన తెలియజేశారు.



## ఓదెల మల్లికార్జున స్వామి
# ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

- ఓదెల మల్లన్నకు కుటుంబ సమేతంగా....
- మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు

**ఓదెల, తెలంగాణ చౌరస్తా:**

ఓదెల మల్లికార్జున స్వామి వారిని ఆదివారం రోజున ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పావని దంపతులు కుటుంబ సపరివార సమేతంగా తమ ఇంటి ఇలవేల్పు అయిన ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.అనంతరం బోనాలు సమర్పించుకొని,పట్నాలు వేసి స్వామివారిని కుటుంబ సమేతంగా కొలిచారు.ఆలయ కమిటీ పక్షాన మెమొంటోలు స్వామివారి కండువాలతో ఎమ్మెల్యే ను కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య, ఈవో సదయ్య,డైరెక్టర్లు కట్కూరి సమ్మిరెడ్డి,కొండ శ్రీనివాస్,జంగం కొమురయ్య, ఉప్పుల శ్రావణ్ కుమార్, తాళ్లపల్లి శ్రీనివాస్,గంట రమేష్,జీలక రవి,మనోహర్ రావు,సామల యమున హరికృష్ణ,ఈరవేణి రవి, తీర్తాల రాజారామ్,ప్రధాన అర్చకులు ధూపం వీరభద్రయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రావు,సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**కాల్వశ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామ పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామంలో ట్రాక్టర్ కొనుగోలు చేయలేదని తీవ్ర మనస్థాపానికి గురై వ్యక్తిఆత్మహత్య చేసుకున్నాడు.పోలీసులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రెడ్డి మధుసూదన్ రెడ్డి(39) వ్యవసాయం చేసుకుంటూ జీవన కొనసాగిస్తున్నాడు.ఇటీవల మధుసూదన్ రెడ్డి నూతన గృహాన్ని నిర్మించుకున్నాడు.గృహాన్ని నిర్మించడంతో అప్పుల్లో కూరుకుపోయిన మధుసూదన్ రెడ్డి తీవ్ర ఇబ్బందులకు గురయ్యాడు.దీంతోపాటు తండ్రి రాంరెడ్డిని ట్రాక్టర్ కొనుగోలు చేయాలని కోరాడు.తండ్రి రాంరెడ్డి నిరాకరించడంతో మనస్థాపానికి గురైన మధుసూదన్ రెడ్డి ఫిబ్రవరి 25 న పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు.అది గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు.పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ఆదివారం మధుసూదన్ రెడ్డి మృతి చెందాడు.మృతుడి భార్య పావని రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.




# పెద్దరాతుపల్లి జిపిఓకు షోకాజు నోటీస్

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతుపల్లి జిపిఓగా విధులు నిర్వహిస్తున్న ఈ రామ్మూర్తి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్టు తాసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు తెలిపారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని తాసిల్దార్ పేర్కొన్నారు.



## కొండముచ్చు మాస్కులతో
# కోతులు పరార్

- కోతులు తరిమేందుకు వినూత్న ప్రయత్నం
- మొట్లపల్లి గ్రామ సర్పంచ్ తుల మనోహర్ రావు

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామ సర్పంచ్ తులా మనోహర్ రావు కొండముచ్చు మాస్కులు వినూత్న ఆలోచనతో కోతులు పారిపోయెలా చేశారు.గ్రామాలలో కుక్కల బెడదతో పాటు కోతుల బెడద ప్రజలను కంటి నిండా కునుకు లేకుండా చేస్తున్నాయి.నివారణకు ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేయకపోవడంతో వాటి బారిన పడి ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు.మొట్లపల్లి లో కోతులు ఇంట్లో ఉన్న సామగ్రిని ఎత్తుకు వెళ్లడమే కాకుండా జనాలను రక్కుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కోతుల బెడదను తట్టుకోలేక గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ తుల మనోహర్ రావుకు మొర పెట్టుకున్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కోతుల బారి నుంచి గ్రామ ప్రజలకు ఉపశమనం కలిగించాలని ఆయన వినూత్న ఆలోచనను ఆచరణలో పెట్టారు.ఆదివారం గ్రామంలోని కొంత మందికి కొండముచ్చు మాస్కులతో ధరించడంతో,వేషం వేసిన వ్యక్తులను వార్డులలో తిప్పడంతో నిజంగానే కొండముచ్చులు అనుకుని భయపడిన కోతులు వీధులను వదిలిపెట్టి చెరువు వైపు పరుగులు పెట్టాయి. గ్రామంలో కోతుల సమస్య తొలగించినందుకు సర్పంచ్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజల ఇబ్బందులను చూడలేక, వారి కోరిక మేరకు ఈ చిన్న ప్రయత్నం చేశానని సర్పంచ్ తుల తెలిపారు.కోతుల బెడదను శాశ్వతంగా తొలగించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులతోపాటు గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.





# పల్లవి స్కూల్ లో ఘనంగా సైన్స్ డే వేడుకలు

**పెద్దపల్లి, తెలంగాణ చౌరస్తా:**

పెద్దపల్లి జిల్లాలోని నిమ్మనపల్లిలో గల పల్లవి స్కూల్ (సీబీఎస్ఈ) లో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఎంతో వైభవంగా,ఉత్సాహభరితంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా హనుమంతు (డిసీఇబి ) కార్యదర్శి,జిల్లా సైన్స్ అధికారి),శ్రీధర్ (కాకతీయ స్కూల్ కరస్పాండెంట్),వెంకటేశ్వర్ (మాస్టర్ సిద్ధార్థ స్కూల్ కరస్పాండెంట్) పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం




చేశారు.ఈ సందర్భంగా మొత్తం 167 శాస్త్రీయ ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలో భాగంగా వివిధ వినూత్న ప్రాజెక్టులను



ప్రదర్శించారు.ముఖ్య అతిథులు ప్రతి ప్రాజెక్టును ఆసక్తిగా పరిశీలించి,విద్యార్థులను అభినందించారు.వారి ప్రోత్సాహకరమైన మాటలు విద్యార్థులకు మరింత స్ఫూర్తిని అందించాయి.అదేవిధంగా, తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ ప్రాజెక్టులను సందర్శించి,వారి ప్రతిభను మెచ్చుకున్నారు. తల్లిదండ్రుల భాగస్వామ్యం కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని అందించింది.జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర వహించింది.

# ఫ్రంట్ అండ్ బ్యాక్ అందాలతో ఆకట్టుకుంటున్న శృతి

శృతిహాసన్ గురించి ప్రత్యేకంగా ఇండియన్ సినీ ప్రేమికులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తమిళ సినిమాల ద్వారా కెరీర్ను ప్రారంభించిన ఈమెకు మొదట్లో చాలా అపజయాలు దక్కాయి. దాంతో అనేకమంది ఈ నటి ఐరన్ లెగ్ అని, ఈ బ్యూటీతో సినిమా చేస్తే అది ఆడదు అనే పేరు వచ్చింది. అలాంటి సమయంలోనే శృతి హాసన్, పవన్ కళ్యాణ్ హీరోగా రూపొందిన గబ్బర్ సింగ్ చిత్రంలో హీరోయిన్గా నటించి మంచి విజయాన్ని అందుకుంది.ఈ చిత్రంతో ఈమె కెరీర్ టర్న్ అయింది. ఆ తర్వాత కూడా ఈ హీరోయిన్ నటించిన చాలా సినిమాలు మంచి విజయాలను అందుకోవడంతో ఐరన్ లెగ్ అన్న వారంతా శృతిని గోల్డెన్ లెగ్ అని పిలవడం మొదలుపెట్టారు. చాలా కాలం పాటు ఈ నటి తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో టాప్ హీరోయిన్గా కెరీర్ను కొనసాగించింది. ఈ మధ్యకాలంలో ఈమెకు అవకాశాలు చాలా వరకు తగ్గాయి. కొంతకాలం క్రితం ఈ బ్యూటీ వరుసగా వాల్తేరు వీరయ్య, సలార్ పార్ట్ 1 చిత్రాలతో ప్రేక్షకులను పలకరించి మంచి విజయాలను సొంతం చేసుకుంది.సినిమాల్లో వీలు చిక్కినప్పుడల్లా అందాలను ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ నటి సోషల్ మీడియాలో కూడా అదే రీతిలో రెచ్చిపోతుంది. తాజాగా ఈ హీరోయిన్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అందులో ఈమె తనకు ఎంతో నచ్చిన బ్లాక్ కలర్ డ్రెస్ వేసుకుంది. శృతిహాసన్ బ్లాక్ కలర్ స్లీవ్ లెస్ డ్రెస్లో ఫ్రంట్ అండ్ బ్యాక్ అందాలు ప్రదర్శితమయ్యేలా ఫోటోలకు స్టిల్స్ ఇచ్చింది. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి.



Published and Managing Director by Gaddam Shyam on behalf Mithra Publications, Published at 1-9-1113/1/B, Street No. 11, Vidyanagar, Hyderabad, Telangana-500044.
Editor: GADDAM SHYAM, RNINO. TELTEL12241, tcnewsweb@gmail.com